www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 27 సెప్టెంబర్ 2025

5

తూర్పుగోదావరి

అట్రాసిటీ కేసుపై డిఎస్‌పి దర్యాప్తు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు విషయంలో శుక్రవారం నార్త్ జోన్ డిఎస్‌పి వై.శ్రీకాంత్ దర్యాప్తు చేపట్టారు. బాధితుడు మానుపాటి దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్ధా కోటేష్, సూరి లక్ష్మణ్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు డిఎస్‌పి శ్రీకాంత్‌తో పాటు సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ రఘుదేవపురం గ్రామానికి వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించారు.

దర్యాప్తు చేస్తున్న డిఎస్‌పి

దసరా స్పెషల్స్‌కు మంగళం

- విజయవాడకు మాత్రమే ప్రత్యేక ఆర్‌టిసి సర్వీసులు
- ముఖం చాటేసిన కూటమి ప్రభుత్వం
- ఇబ్బందులో ప్రయాణికులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

దసరా పండుగ నేపథ్యంలో ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు స్పెషల్ సర్వీసులకు కూటమి ప్రభుత్వం మంగళం పలికింది. జిల్లాలోని రాజమహేంద్రవరం, కొవ్వూరు, గోకవరం, నిడదవోలు మండలాల నుంచి విజయవాడకు కేవలం 170 ప్రత్యేక సర్వీసులు కేటాయించి చేతులు దులుపుకుంది. దసరా, సంక్రాంతి పండుగల నేపథ్యంలో ప్రతి ఏటా ఆర్‌టిసి యాజమాన్యం, హైదరాబాద్, బెంగళూరులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ప్రత్యేక సర్వీసులను కేటాయించేది. పండుగ ముందు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు, పండుగ అనంతరం జిల్లా నుంచి ఆయా ప్రాంతాలకు ఈ సర్వీసులను నిర్వహించేది. దీంతో

గతంలో దసరా ప్రత్యేక సర్వీసులు, ఆదాయం ఇలా...

సంవత్సరం	సర్వీసులు	కి.మీ	ఆదాయం(లక్షల్లో)
2021	74	37,300	రూ.14.62
2022	159	75,600	రూ.36.99
2023	187	98,000	రూ.45.43
2024	230	1,25,044	రూ.52.66
2025	---	----	----

వేలాది మంది ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకునేవారు. మరోవైపు ఆర్‌టిసి యాజమాన్యానికి కొంత ఆదాయాన్ని తెచ్చిపెట్టేది. తాజాగా ప్రయాణీకుల అవసరాలను తీర్చటంలో కూటమి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంది. దశాబ్దాల కాలంగా అమలవుతున్న ప్రత్యేక సర్వీసుల విధానానికి స్వస్థి చెప్పింది. దీంతో ప్రయాణికులు పండుగ ప్రయాణం ప్రియంగా మారింది.

జిల్లాలోని 4 డిపోల నుంచి హైద్రాబాద్‌కు కేవలం 9 సర్వీసులు మాత్రమే ఉన్నాయి. అందుబాటులో ఉన్న ఈ సర్వీసులకు ఇప్పటికే టికెట్లు రిజర్వేషన్‌లు అయిపోవటంతో ప్రయాణికులు ప్రైవేట్ బస్సులను ఆశ్రయించక తప్పట్లేదు. ప్రజల అవసరాలను లక్ష్యంగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అడ్డగోలు వసూళ్లకు తెరలేపుతున్నాయి. సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యం అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్పెషల్ సర్వీలను దూరం చేసి ఓవైపు ఆర్‌టిసి ఆదాయానికి గండి కొట్టడంతో పాటు మరోవైపు ప్రయాణికుల జేబులకు పరోక్షంగా చిల్లు పెట్టింది. అగస్టు 15 నుంచి సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో బస్సులు, సిబ్బంది కొరత ఏర్పడింది. సంక్షేమ పథకాల అమలు సాకుతో ప్రజలకు అందించాల్సిన సేవలకు మంగళం పలకడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. 2014లో అప్పటి ప్రభుత్వం 50 శాతం అదనపు ఛార్జీలతో ప్రత్యేకసర్వీసులను నిర్వహించింది. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అదనపు ఛార్జీలను మినహాయించి ప్రత్యేక సర్వీసులు కేటాయించారు. అయితే గడిచిన పదేళ్లలో ప్రయాణీకులకు కావల్సినన్ని సర్వీసులు లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆన్‌లైన్ రిజర్వేషన్లు తెరిచిన కొద్ది రోజులకే టికెట్లు అయిపోవటంతో ఇబ్బందులు తలెత్తేవి. ఈ నేపథ్యంలో గత అనుభవాల దృష్ట్యా ప్రజల ప్రయాణ అవసరాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందించాల్సిన పాలక ప్రభుత్వాలు మొత్తంగా ప్రత్యేక సర్వీసులకే మంగళం పలకటం చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది.

జిఎస్‌టి సంస్కరణలపై ప్రచారం

కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిఎస్‌టి సంస్కరణలతో కలిగే మేలును ప్రజలకు వివరించడానికి, అవగాహన కల్పించడానికి 'సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్' పేరుతో జిల్లా వ్యాప్తంగా దసరా నుంచి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమాలకు జెసి నోడల్ అధికారిగా, వాణిజ్య పన్నుల శాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కీర్తి చేకూరి, జెసి వై.మేఘస్వరూప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జిఎస్‌టి సంస్కరణలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, దుస్తులు, క్రీడా వస్తువులు, రవాణా, హోటల్ రంగాల్లో పన్నులు తగ్గుతాయని తెలిపారు. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.

జిల్లా, మండల, మున్సిపాలిటీ, గ్రామ, వార్డు స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై చర్యలు చేపడతామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జిఎస్‌టి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఆయా శాఖలకు సంబంధించిన ఏ వస్తువులపై జిఎస్‌టి తగ్గనున్నాయో తెలిపేలా చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు హౌస్ హోల్డ్ సేవింగ్స్ సంబంధించి జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలు వద్ద ప్రచార కార్యక్రమాలు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులకు సంబంధించిన వ్యక్తులకు కలిగే మేలును రైతు సేవా కేంద్రాలు, జిల్లా, మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద అవగాహన కల్పిస్తారన్నారు. అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు మానవ వనరుల అభివృద్ధి, సాంకేతికత డిజిటల్ సాధికారతకు సంబంధించిన రంగాల్లో జరిగే మేలును పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఉన్నత విద్యాసంస్థలు, ఆసుపత్రులు ,ఆరోగ్య కేంద్రాలు జిల్లా మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ఉంటాయన్నారు. అక్టోబర్ 14 నుంచి 18 వరకులి అభివృద్ధి సంపద సృష్టి రంగాల్లో జిఎస్‌టి సంస్కరణల మేలుపై కార్యక్రమాలుంటాయన్నారు. అక్టోబర్ 19కు ఒక రోజు ముందుసామూహిక దీపావళి వేడుకలు జిల్లా స్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సుధాకర్, సిపిఒ ఎల్.అప్పలకొండ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

బార్‌ను తొలగించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - నిడదవోలు

సుబ్బరాజు పేట దళితవాడలో ఏర్పాటు చేసిన చైతన్య బార్ అండ్ రెస్టారెంట్ తొలగించాలని సుబ్బరాజు పేట ఎన్‌టిఆర్ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది ప్రయివేటు స్థలంతో పాటూ కొంతభాగం మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేసి కంటైనర్ టెంట్లు ఏర్పాటు చేసి చైతన్య బార్ అండ్ రెస్టారెంట్ పేరు పెట్టీ అమ్మకాలు కొనసాగిస్తున్నారనానరు. మద్యం బాబులు ఆగడాలతో ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు స్పందించ లేదన్నారు. మహిళా హక్కుల కార్యకర్త దిద్దే దయామణి మాట్లాడుతూ నడి రోడ్డుపై బార్ ఏర్పాటు చేస్తే అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే దీన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు బైపే రాజేశ్వరరావు మాట్లాడుతూ దళితుల కాలనీల్లో అక్రమంగా బార్‌ను పెట్టి ఇబ్బందులకు గరిచేయడం తగదన్నారు. న్యూ స్పిరిట్ చర్చ్ పాస్టర్ దిరిశాల కరంచంద్ మాట్లాడుతూ చర్చి ముందు నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు తగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడమంచిలి జార్జి సారధి, బిఎస్‌పి నాయకులు అంబటి పుల్లారావు, గెడ్డం కుమార్, షాహీ తది తరులు పాల్గొన్నారు. అనంతరం జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్ వినతి పత్రాన్ని అందించారు.

ఫిర్యాదు చేస్తున్న ఎన్‌టిఆర్ కాలనీ వాసులు

అటవీ కేంద్రాన్ని సందర్శించిన విశ్రాంత డైరెక్టర్

ప్రజాశక్తి - రాజానగరం

లాలాచెరువులోని ప్రాంతీయ అటవీ పరిశోధన కేంద్రాన్ని సిపిసిఆర్ఐ విశ్రాంత డైరెక్టర్ పి.చౌడప్ప శుక్రవారం సందర్శించారు. హౌస్‌లో పెంచుతున్న పలు వెదురు జాతులను పరిశీలించారు. ఈ సందర్భంగా చౌడప్ప మాట్లాడుతూ వెదురు మొక్కలు బయోచార్ ప్రిపరేషన్, అగర్‌బత్తీల తయారీ తదితర రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. రైతులు వెదురు సాగు చేపడితే ఎకరానికి రూ.లక్ష వరకూ ఆదాయం పొందొచ్చన్నారు. జిల్లా ఉద్యాన విభాగ అధికారి ఎస్.మల్లికార్జునరావు, ఆర్.శ్రీనివాస్, కొవ్వూరు హార్టికల్చర్ ఆఫీసర్ సుధీర్, రాజానగరం హార్టికల్చర్ ఆఫీసర్ నాగదేవి, వేణుమాధవ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి ప్రసాద్

200 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి- కడియం

కడియం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్న మాధురి ఆధ్వర్యంలో 'స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆసుపత్రి వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు ఈ శిబిరంలో సేవలందించారు. తూర్పుగోదావరి జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ పద్మ శిబిరంలో పాల్గొని, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వెలుగు బంటి నాని, కె.వెంకటేష్, సిహెచ్.ప్రభాకర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం : స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గుడ్డిగూడెం సర్పంచ్ మడిచర్ల ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గుడ్డిగుడెం సచివాలయం వద్ద హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ప్రసాద్ ప్రారంభించారు. పిహెచ్‌సి వైద్యాధికారి గాయత్రి ఆధ్వర్యంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

వరద తగ్గితే ర్యాంపులు తెరుస్తాం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కొవ్వూరు

గోదావరి నదిలో ప్రవాహ జలాలు 4 లక్షల క్యూసెక్కులకు తగ్గితే పడవల ర్యాంపులు ద్వారా ఇసుక సేకరణకు అనుమతిస్తామని ఆర్‌డిఒ రాణి సుస్మిత వెల్లడించారు. శుక్రవారం ఇసుక ర్యాంపుల నిర్వాహకులు, పడవల యజమానులు, స్టాక్ యార్డ్ నిర్వాహకులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ర్యాంపులు, స్టాక్ యాడ్లు వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు సమీపంలో ఉండే ఏదైనా ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకుని సీరియల్‌గా లారీలను పంపించే విధంగా చూడాలని సూచించారు. ఇసుక రవాణా లారీలకు పైన బరకాల కట్టాలని, లేకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా 24 గంటల పాటు టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాంపులు, స్టాక్ యార్డ్ వద్ద రోడ్లపై పడిన ఇసుకను నిర్వాహకులే తొలగించాలని సూచించారు. రోడ్లపై ఇసుక పడటంతో ప్రమాదాలు సంభవిస్తున్నా యన్నారు. రోడ్లపై జారి పడిన ఇసుకను తొలగించే బాధ్యతను సొసైటీ నిర్వాహకులు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు కూడా ఈ అంశంపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి ర్యాంపు వద్ద ధరలు, స్టాకు వివరాలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిసి కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. ఇసుక అమ్మకాల్లో అవకతవకలకు, అక్రమాలకు ఆస్కారం లేకుండా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మైన్స్ ఏడి పణి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నుంచి తెలంగాణకు భారీగా ఇసుక తరలిపోతుందన్నారు చింతలపూడి ప్రాంతానికి ఏకంగా 1.28 లక్షల టన్నులు ఇసుక తరలించారన్నారు. దీనిపై విచారణ జరుగుతుందన్నారు. ఒకే ఆధార్ కార్డుతో 20 నుంచి 30 వేల టన్నులు ఇసుక బుకింగ్ చేసుకుంటున్నారని తెలిపారు. బల్క్ బుకింగ్ పేరుతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇసుక రవాణాలో వేబిల్లుల్లో పేర్కొన్న నెంబర్లు తప్పుగా ఇస్తున్నారన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాల పైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇసుక విధానంపై ప్రభుత్వ ఎప్పటికప్పుడు ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రజాభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. సొసైటీ నిర్వాహకులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ములను రెండు రోజుల్లో క్లియర్ చేయాలని ఆయన సూచించారు.

సమ్మెలోకి ప్రభుత్వ వైద్యులు

ప్రజాశక్తి-గోకవరం

డిమాండ్ల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి సమ్మెలోకి వెళ్లామని కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు తిరన్, నిఖిత తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ సమ్మెలో పాల్గొంటున్నామనిత తెలిపారు. పిహెచ్‌సి వైద్యుల న్యాయమైన హక్కుల కోసం సమ్మెను చేపడుతున్నామన్నారు. ప్రజలకు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ప్రజలకు వ్యతిరేకంగా కాకుండా, ప్రజల సేవలో ఉన్న వైద్యుల భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల గ్రామీణ వైద్యం కూడా కుంటుపడుతుందన్నారు. ప్రజలు దీన్ని గుర్తించి తమకు అండగా నిలవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమ్మె ప్రారంభమైందన్నారు. ఇందులో భాగంగా 26న ఆన్‌లైన్ రిపోర్టింగ్ సేవలు బంద్ చేశామన్నారు. 27న స్వచ్ఛ నారీ కార్యక్రమం, 104 సంచార చికిత్స సేవలు బంద్ చేస్తామన్నారు. 28న అధికారిక వాట్సప్ గ్రూప్ బహిష్కరణ, 29న అన్నీ పిహెచ్‌సిలో ఒపి సేవలు నిలిపేస్తామన్నారు. 30న జిల్లా కేంద్రాల్లో నిరసన, అక్టోబర్ 1న జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీలు, అక్టోబర్ 3 నుంచి విజయవాడలో నిరసన, నాయకుల నిరవధిక నిరాహార దీక్షలు నిర్వహిస్తారన్నారు.

గ్రామాల విభజనపై సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

పంచాయితీ గ్రామాల విభజనపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ నుంచి రామచంద్రపురం గ్రామాన్ని వేరు చేసే అంశంపై వార్డు మెంబర్ల అభిప్రాయ సేకరణ నిర్వహించగా, భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సుమారు మూడు కిలోమీటర్ల దూరం కారణంగా పంచాయతీ పనుల కోసం పురుషోత్తపట్నం వెళ్లాల్సి రావడంతో పడుతున్న ఇబ్బందులను తొలగించాలంటూ రామచంద్రపురం ప్రజలు ఇటీవల కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మద్దార్ బీబీ వార్డు మెంబర్ల అభిప్రాయ సేకరణకు ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 12 మంది వార్డు మెంబర్లలో తొమ్మిది మంది పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలను కలిపి ఉంచాలని, ముగ్గురు మాత్రమే రెండు గ్రామాలను విడదీయాలని కోరారని కార్యదర్శి విలేకరులకు తెలిపారు. వార్డు మెంబర్ల నుంచి వచ్చిన ఈ అభిప్రాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్యదర్శి తెలిపారు. ఈ అభిప్రాయ సేకరణపై టిడిపి అభ్యంతరం వ్యక్తం చేసింది. టిడిపి పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ యూనిట్ ఇన్‌ఛార్జి మండ రాంబాబు మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల దూరం కారణంగా వద్దులు, వికలాంగులు, ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండు గ్రామాలను వేరు చేయాలంటే ఆ గ్రామాల పెద్దల, ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవాలే తప్ప కేవలం వార్డు మెంబర్ల సేకరణతో సమస్య ముగిసిందని కార్యదర్శి అనడం సరికాదని అన్నారు. ఇరు గ్రామాల ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 3న జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఈ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు చల్లమళ్ల సుజీరాజు, జడ్‌పిటిసి చల్లమళ్ళ వెంకటలక్ష్మి, ఎంపిటిసి ఉస్సే ఏసమ్మ, సర్పంచ్ సరిపల్లి అనురాధ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కొవ్వూరు

ఖరీఫ్ ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్‌డిఒ రాణి సుస్మిత తెలిపారు. కొవ్వూరు డివిజన్‌లో 2.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆర్‌డిఒ కార్యాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు సేవా కేంద్రాలను ఒకే సారి ప్రారంభించి ధాన్యం సేకరణ చేపడతామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల ప్రకారం చెల్లింపులు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో కొవ్వూరు అగ్రికల్చర్ ఎడి సిహెచ్.శ్రీనివాస్, నిడదవోలు, తాళ్లపూడి, పెరవలి తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, ఎస్ఐలు, పౌర సరఫరాల అధికారులు, ఆర్ఎస్‌కె, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రూ. 3.60 కోట్ల విడుదల

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3.60 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ విజ్ఞప్తిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ నిధులు విడుదల చేసింది. త్వరితగతిన తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సమస్యపై తక్షణం స్పందించి, నిధులు విడుదల చేసినందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్‌కి ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కోరుకొండ మండలంలో కోరుకొండ, గాదరాడ, బొల్లెద్దు పాలెం, రాజానగరం మండలంలో ముక్కినాడ, మల్లంపూడి, దివాన్ చెరువు, తోకాడ. సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం, రామచంద్రపురం, చినకొండేపూడి, కూనవరం గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు.

సొసైటీలో పారదర్శక సేవలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైతులకు, సభ్యులకు కావాల్సిన అన్ని సేవలు సొసైటీలో ఆన్ లైన్ ద్వారా, పారదర్శకంగా జరుగుతున్నాయని చివటం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్ ముళ్లపూడి చినవెంకటపాండురంగారావు తెలిపారు. శుక్రవారం సొసైటీ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సొసైటీ సుమారు రూ.66 లక్షల లాభంలో ఉందన్నారు. సభ్యులు తమకు సంక్రమించే పది శాతం డెవిడెండ్‌కు బదులుగా సొసైటీకి సొంత భవనం, కళ్యాణ మండపం వంటి నిర్మాణాలు చేపట్టమని కోరినట్లు తెలిపారు. నాయకులు, అధికారులతో సంప్రదించి, డెవిడెండ్ సొమ్ము రూ.9లక్షలతో పాటు, మరిన్ని నిధులు సేకరిస్తామన్నారు. 2024లో రాష్ట్ర స్థాయి అవార్డు సాధించిన సందర్భంగా సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మట్ట వీరవెంకటసత్యనారాయణ, అబ్బిరెడ్డి శివసతీష్, రైతులు, సొసైటీ సభ్యులు, సిఇఒ వర్ధినీడి సత్యనారాయణ, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఒక్కరోజే తెలుగులో 11 జీవోలు

నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి- నల్లజర్ల

ఆఫ్రికా నత్తల దాడితో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొక్కిరిపాటి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లజర్లలో నిర్వహించిన విలేకర్ల సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని ఆవపాడు, సింగరాజుపాలెం గ్రామాల్లోని పామాయిల్, బొప్పాయి, కోకో, చిక్కుడు, మినుము, పెసర, కాయగూరలు పంటలపై ఆఫ్రికా నత్తల దాడితో తీవ్రమైన పంటనష్టం జరిగిందన్నారు. నత్తలు మొక్కల కాండాన్ని, ఆకులను తినేస్తున్నాయన్నారు. నత్తల ఏరివేతకు, మందుల కొనుగోలుకు రైతులు భారీగా ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. వైఎస్ఆర్ హార్టి కల్చర్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించి, క్రిమిసంహారక మందుల ద్వారా నిర్మూలించుకోమని సూచించి వెళ్లిపోయిందన్నారు. రైతుల్లో ఉన్న పలు అనుమానాలకు ముగింపు పలకాలంటే ఈ క్రిమి విస్తరణకు కుట్ర కోణం ఏదైనా దాగివుందా అనే కోణంలో కూడా విచారణ చేపట్టాలన్నారు. వ్యవసాయాధికారులు తక్షణమే స్పందించి ఈ క్రిమి ఎంత విస్తీర్ణంలో విస్తరించి ఉందో ఆ ప్రాంతాన్ని గుర్తించి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా ఆపాలన్నారు. నత్తల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నష్టం జరిగిందో అంచనా వేసి రైతులకు చెల్లించాలన్నారు.

జెసిని కలిసిన హౌసింగ్ పీడీ నాతి బుజ్జి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్‌ను జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నాతి బుజ్జి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జెసి ఛాంబర్‌లో కలిసి ఆయనకు మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు లబ్ధిదారుల్లో అవగాహన కల్పించడంతో పాటు, సమన్వయ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని పీడీకి సూచించారు.

రోడ్డును శుభ్రం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ కమాండెంట్, జవాన్లు

సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం లాలాచెరువులోని సిఆర్‌పిఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని కమాండెంట్ ధర్మప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లాలాచెరువు నుంచి బెస్ట్ ప్రైస్ వరకు 216వ నెంబరు జాతీయ రహదారి పరిసర ప్రాంతంలో ప్రజలతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ధర్మప్రకాష్ మాట్లాడారు. పరిసర ప్రాంతాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండర్లు మహేందర్ హెగ్డే, ఎకె.దీప, డిప్యూటీ కమాండెంట్ దినేష్‌కుమార్‌శర్మ, ఇన్‌స్పెక్టర్ శశికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, జవాన్లు పాల్గొన్నారు.

బాలకృష్ణ వ్యాఖ్యలు సిగ్గుచేటు

సీతానగరం : హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయని వైసిపి వాలంటరీ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెదపాటి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలకృష్ణ వ్యాఖ్యలతో ఎన్‌టిఆర్ కుటుంబం పట్ల గౌరవం పోయిందన్నారు. ఒక్క పథకానికైనా చంద్రబాబు ఎన్‌టిఆర్ పేరు పెట్టారా? అన్ని ప్రశ్నించారు. కృష్ణా జిల్లాకు ఎన్‌టిఆర్ పేరు పెట్టిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఐదేళ్లలో వైసిపి సర్కారు బాలకృష్ణ సినిమాలకు ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని స్పష్టం చేశారు. సభలో లేని, అసలు సంబంధం లేని చిరంజీవిని పట్ల కూడా ఆయన మాట తూలాడన్నారు. అయినా జనసేన మంత్రులు, ఎంఎల్ఎలు కనీసం ఖండించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. 80 ఏళ్ల వయస్సులో సిగ్గులేకుండా కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్ అసెంబ్లీలో లేని జగన్‌పై అసత్యాలు మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. బాలకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో ముగ్గళ్లకు చెందిన అమలదాసు మంగ(70) అదృశ్యమైందని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మంగ ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి ఆమె తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు 9440904832, 9440904829 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక సూర్యుడు చెరువులో కలువ పూల కోసం నిమిత్తం మడ బాల వీర్రాజు (34) దిగి గల్లంతయ్యాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది పోలీసులు గాలించి వీర్రాజు మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

కపిలేశ్వరపురంలో చోరీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురంలోని చప్పిడి శ్యాంప్రసాద్ ఇంటిలో జరిగిన చోరీలో 25 గ్రాముల బంగారం, 32 తులాల వెండి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు అంగర ఎఎస్ఐ ఆర్. సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక గ్రామానికి చెందిన చప్పిడి శ్యాంప్రసాద్ ధనలక్ష్మి దంపతులు మంగళవారం బంధువులు ఇంటికి వెళ్లారు. గురువారం సాయంత్రం ఇంటికి తిరిగి రాగా తలుపు తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి బంగారం, వెండి, అపహరించుకుపోయారు. శుక్రవారం మండపేట సిఐ దొరరాజు ఆధ్వర్యంలో జిల్లా క్లూస్ టీం సంఘ టన స్థలంలో వేలిముద్రలు సేకరించారు. చప్పిడి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో మూడు షాపులు దగ్ధం

అన్నవరం రత్నగిరిపై ఘటన

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరంలోని రత్నగిరిపై శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రత్నగిరిపై పశ్చిమ రాజగోపురం సమీపంలో కొన్ని ప్రయివేటు షాపులు ఉన్నాయి. ఒక యజమాని ఈ షాపులు వెనుక అనధికారికంగా గొడౌన్‌ను నిర్వహిస్తున్నారు. అందులో ఫ్రిజ్, ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉంచాడు. విద్యుత హెచ్చుతగ్గుల కారణంగా ఈ గొడౌన్‌లో శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే దేవస్థానం ఆలయ అధికారులు, సెక్యూరిటీ వెంటనే అక్కడికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో గొడౌన్‌తో పాటూ పూల దుకాణం, మరో కాఫీ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.10లక్షల వరకూ నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, తహశీల్దార్ తాతారావు, సత్యదేవ ఆలయ ఇఒ వీర్ల సుబ్బారావు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - రాజానగరం

పాతనామవరంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జివివి సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు పాతనామవరం గ్రామానికి చెందిన సయ్యద్ బహీరుద్దీన్ పాయకరావుపేట చెందిన సయ్యద్ హీరా(22)తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. పెళ్లి జరిగిన నాటి నుంచి కట్నం కోసం వేధిస్తున్నారని సయ్యద్ హీరా తల్లి వద్ద తరచూ బాధపడేది. దీంతో తల్లి షేక్ వల్లి ఈనెల 21న ఆమెకు సర్ది చెప్పింది. అయితే ఈ నెల 25వ తేదీ గురువారం రాత్రి హీరా చనిపోయింది అని అల్లుడు సయ్యద్ బహీరుద్దీన్ ఫోన్ చేసి చెప్పడంతో వల్లీ హుటాహుటిన పాతనామవరం వచ్చింది. అల్లుడైన సయ్యద్ బహీరుద్దీన్, అతని తల్లి సయ్యద్ హముదున్నీషా, సాహిత్, సహీర్, మామ బిజీ కట్నం కోసం వేధించి తన కుమార్తెను హత్య చేశారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేసున్నామని ఎస్ఐ తెలిపారు.

మండల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నల్లజర్ల

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిడిఒ ఎంవిఎస్.సత్యనారాయణ తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు సమస్యలు తన పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ఎంపిడిఒను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఇమ్మని వెంకటసత్యం, గౌరవాధ్యక్షులు యు.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఐడివి.అప్పారావు తదితరులు ఉన్నారు.

దేవరపల్లిలో పోషణ్ మహా

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ మహాను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ కడిమి వీరకుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మమ్మీ, జిల్లా ప్రథమ కోఆర్డినేటర్ కృష్ణ హాజర య్యారు గర్భిణులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.విజయలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రంపయర్రంపాలెంలో బతుకమ్మ జాతర

ప్రజాశక్తి-గోకవరం

రంపయర్రంపాలెంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మ వారి బతుకమ్మ జాతరను నిర్వహించారు. 300 మంది ఆడపడుచులుతో బతుకమ్మ నృత్యాలు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

దసరా ఉత్సవాలను అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో ప్రశాంత వాతా వరణంలో విజయవంతం చేయలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ పోలీస్ దేవాదా య ధర్మాదాయ తదితర శాఖల అధికారులతో ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ మీటింగ్ నిర్వహి చారు. ఆయన మాట్లా డుతూ చెడి తాలింఖానా ఉత్సవాలు నిర్వహించే ఏడు వీధుల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు మా ర్గాలలో విద్యుత్ లైన్లు ఎపి ఇపిడిసిఎల్. కేబుల్ వైర్లు మున్సిపల్ కమిషనర్లు సరిచేసి ఊరేగింపు ప్రక్రియకు సహకరించాలన్నారు. అక్టోబర్ రెండో తేదీన నిర్వహించే ఈ ఊరేగింపు వేడుకలకు 7 వీధులకు సంబంధించి ఉత్సవ కమిటీలకు నిర్దే శిత సమయాలను పోలీస్ శాఖ ఉత్సవ సభ్యు లతో నిర్ణయించి పక్కాగా అమలు చేయాల న్నారు. అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సజావుగా నిర్వ హించాలన్నారు. ట్రాఫిక్ మళ్లింపు రూట్ మ్యాప్‌లు చిత్రీకరణ వంటి అంశాలలో పోలీసు అధికారులు ముం దస్తు కార్యాచరణ ప్రణాళికలతో వ్యవహ రించా లన్నారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి. డిఆర్ ఒ కె.మాధవి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, డి.అఖిల, మున్సిపల్ కమిషనర్లు రంగారావు, వి.నిర్మల్ కు మార్ రాజు, డిపిఒ శాంత లక్ష్మి, డిఎస్‌పిలు ప్రసా దు, మురళీమోహన్ తదిత రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

వొామిక్ డ్రోన్ కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా పిచికారీ

వొామిక్ డ్రోన్ కంపెనీవారు కోనసీమ రైతాంగానికి 50 నుంచి 70 డ్రోన్లు పైలెట్లతో సహా రోజుకు 500 ఎకరాలు నానో యూరియా పిచికారి చేసేందుకు సహకారం అందిస్తూ పెట్టుబడి ఖర్చులు తగ్గించేందుకు ముందుకు వచ్చారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వెల్లడించారు. కంపెనీ చెందిన ప్రతినిధి హేమంత్ మాదిరెడ్డి జిల్లాలో 100 ఎకరాలు పైలెట్ ప్రాజెక్టుగా అధిక డిమాండ్ గల వంగ డాల ద్వారా సేంద్రియ వ్యవసాయ సాగు చేపట్టేం దుకు ముందుకు వచ్చారని అందుకు అనువుగా ఒక్కొక్క ఎడిఎ 25 ఎకరాల చొప్పున 4 ఎడిఎలు భూములను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదే శించారు. రానున్న రబీ సీజన్లో ఈ కంపెనీ వారు ఈ పైలెట్ ప్రాజెక్టుకు పూర్తిగా సహకారం అందిస్తారన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ పరిశోధన శాస్త్ర వేత్తల పర్యవేక్షణలో ఈ పైలెట్ ప్రాజెక్టును చేపట్టి విత్తనం దగ్గర నుంచి సాగును చేపట్టి ఉత్తమ ఫలితాలు సాధించే ందుకు చర్యలు తీసుకుంటారని, ఈ విధానం విజయవంతం అయితే జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క సాగు పద్ధతులను అవల ంబించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా జిల్లాలో సచివాలయ వ్యవసాయ సహాయ కుల కు డ్రోన్ ఆపరేషన్ పై ఉచితంగా శిక్షణ ఇచ్చేం దుకు కూడా ముం దుకు వచ్చిం దన్నారు. ఆ మేరకు జిల్లాలో 100 మంది సచివాలయ వ్యవ సాయ సహాయకులకు డ్రోన్ ఆపరేషన్ పై శిక్షణ ఇప్పి ంచడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

పుట్టిన రోజున గుడ్డ సంచుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో తన పుట్టినరోజు సందర్భంగా గ్రామ ప్రజలకు గుడ్డ సంచులను పెరవలి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, వేలివెన్ను ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆయన్ని అభినందించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ రెండు గుడ్డ సంచులు అందించానన్నారు. రూ.2.50లక్షలతో 5వేల సంచులు పంపిణీ చేశానని తెలిపారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

వైద్య శిబిరం సందర్శన

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం -3 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని 104 రీజినల్ మేనేజర్ హిమజ, జిల్లా మేనేజర్ రవికిషోర్ శుక్రవారం సందర్శించారు. 104 వాహన సేవలు, డేటా ఎంట్రీ నిర్వహించే తీరును పరిశీలించారు. హెల్త్ సెంటర్‌లో అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ శ్రీనివాస్, సిహెచ్ఒలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి సత్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కర్రివాని రేవు సచివా లయంలో పనిచేసి సాధారణ బదిలీల్లో భాగంగా వేరే సచివాలయానికి బదిలీపై వెళ్లిన డిజిటల్ అసిస్టెంట్ జొన్నాడ రవి, వెల్ఫేర్ అసిస్టెంట్ పేరాబత్తుల శివ కేశవ, మహిళా పోలీస్ విజయలక్ష్మి, అగ్రి కల్చర్ అసిస్టెంట్ బల రామ్, సర్వేయర్ వీరేంద్ర, అసిస్టెంట్ ఇంజినీర్ విజయ్‌లను శుక్రవారం సర్పంచ్ కాశి భాగ్యలక్ష్మి గ్రామస్తులు సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ మోర్త వీర సూర్జుమ్, కాశి వెంకట రమణ, పెన్నాడ పెద కాపు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

జక్కంశెట్టి వెంకట రాజేష్, తండ్రి : జక్కంశెట్టి వెంకట కనకాచలం, ఇంటి నెం.2-11-8, బుక్కాపేట, పాటిమీద, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర. అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా **పాస్‌పోర్ట్ (నెం.N2774318) ది.18-09-2025 న** మా ఇంటి వద్ద నుండి నిడదవోలు సెంటర్ వద్ద గల జిరాక్స్ షాపు నకు జిరాక్స్ కాపీలకు వెళ్ళు సమయంలో పడిపోయినది. దొరికినవారు పైనతెలిపిన చిరునామాకు తెలియజేయగలరు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P. No.103/2023 in O.S.No.518/2018

Between:
Sunkara Prabhakara Rao ...DHr
and
1) Thippala Srilakshmi
2) Koyya Jyothi
3) Koyya Maheswari Naga Venkata Rama Devi
4) Koyya Yaswanth Sai Krishna Kumar
5) Koyya Govindamma ...JDrs

పై నెంబరు అమలు గ్రంధములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**17-10-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Tallarevu SRO, Gorripudi Village, Wet Land S.No.353, Ac.0.20 cents out of Ac. 0.30 cents situated within the following boundaries:
East: Punta Road, **West:** Remaining land of Vendors i.e.,Grandhi Seetha and others, **North:** Path Way, **South:** Land of Punyamanthula Satyam

The property situated within the above boundaries with all kinds of easementary rights etc.

DHr Value: Rs.5,00,000/-
Amin Value: Rs.6,00,000/-, JDr Value: Not given

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

పోరాట యోధురాలు ఐలమ్మ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితాన్ని ప్రతి ఒక్కరికి ఆదర్శమని రాజ్యాంగ పరిరక్షణ సమితి పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శుక్రవారం శరత్ ఆధ్వర్యంలో ఐలమ్మ 130వ జయంతిని నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధురాలిగా, భూమి కోసం విరోచిత పోరాటం చేసిన ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.సుధీర్, ఎం.ఆశీర్వాదం, జనిపల్లి సత్య నారాయణ, టి.దుర్గ బాబు, ఐ.పాపారావు, పెట్టా శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో పలు చోట్ల వర్షాలు

ప్రజాశక్తి - అమలాపురం

ఉత్తర, మధ్య బంగాళా ఖాతంలో కేంద్రీకతమైన అల్పపీడనం శుక్రవారం వాయువ్య, పశ్చిమమధ్య బంగాళా ఖాతంలో వాయు గుండంగా బలపడుతుందని శనివారం ఉదయం నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జిల్లాస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల్లో అక్కడ క్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ 24/7 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు వర్షాలు ముంపు మూలంగా ఏ ఇబ్బందులు ఉన్నా ఫోన్ చేసి సహాయం కోరవచ్చునన్నారు. మరోవైపు గోదావరి నది పరివాహక ప్రాంతాలలో వరద ఉధృతి కారణంగా ఈనెల 28వ తేదీ నాటికి ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద చేరుకుంటుందన్నారు. ధవళేశ్వరం దిగువ గోదావరి తీరప్రాంత మండలాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బేస్ బాల్, నెట్ బాల్, టెన్నికోయిట్ సాఫ్ట్ బాల్ గేమ్స్ అండర్-19 గేమ్స్ స్టేట్ సెలక్షన్స్ శుక్రవారం నిర్వహించారు.సెలక్షన్లలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాల విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డెవలప్మెంట్ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వి.సూర్యనారాయణ రెడ్డి, వివిధ కళాశాలల పీడీలు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

పలుచోట్ల వైద్య శిబిరాల నిర్వహణ

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా శుక్రవారం పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **అంబాజీపేట:** సమాజంలో స్త్రీలు శక్తివంతంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుందని తద్వా రా దేశం ఉంటుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు సూచించారు. ఇసుకపూడి హైస్కూల్ నందు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ శుక్రవారం సర్పంచ్ తరపట్ల మోహన్‌సింగ్ బాబురావు అధ్యక్షతన వైద్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు డాక్టర్ బి.శ్యామ్ సుందర్, కిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ అరవింద్, సిహెచ్ఒ బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** చెముడులంకలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో. జరిగిన కార్యక్రమంలో కొత్తపేట అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.సుమలత, సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** ఉచ్చిలి గ్రామంలో సర్పంచ్ ఉరింకల మేరమ్మ, సొసైటీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు తదితరుల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. **అమలాపురం రూరల్:** పేరూరు పిహెచ్‌సి వద్ద స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మెడికల్ క్యాంపు సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం :** రాయుడు పాలెం సచివాలయం క్రాప చింతలపూడి ప్రాథమిక పాఠశాల నందు వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి బి ప్రతాప్, దొమ్మేటి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SATTIBABU YEPUGANTI,** S/o. Bhulokam, D.No. 1-232, Main Road, Vadapalli, Atreyapuram, East Godavari District, A.P., Pin: 533237. I have changed my name from **YEPUGANTI SATHIBABU** (Old Name) to **SATTIBABU YEPUGANTI** (New Name). Hence forth Iam being called **SATTIBABU YEPUGANTI,** S/o. Bhulokam, for all purpose.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
I.A.No. 623/2025 in O.S.No. 16/2025

Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...పిటీషనరు/వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To:(టు)
రెస్పాండెంటు: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.2 కు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి రెస్పాండెంటు నెం.2 **ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ సంజాయిషీ కోర్టు వారికి తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

ప్రకటన

మా క్లయింట్లు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి పట్టణం, డో.నెం: 44-10-28 రు కాపురస్థులు **ఎస్.కె.సుభాన్ సాహెబ్ గారి కుమారులు (1) షేక్ రసూల్ అహమ్మద్ (2) షేక్ సమీర్ అజీజ్ వలీ** గార్లు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్నందికి తెలియజేయునది.

మా క్లయింట్స్ గ్రేట్ గ్రాండ్ మదర్ (లేట్) **షేక్ మీరా సాహెబ్ గారి భార్య షేక్ బేగం అలియాస్ షేక్ బేగం బీబీ సాహెబ్** గారి ఆస్థి అనగా రాజమండ్రి సబ్ రిజిష్ట్రార్ వారి ఆఫీసులో ది 17-6-1969 వ తేదీన షేక్ లాల్ సాహెబ్ గారి నుండి క్రయ దస్తావేజు నెం: 2174/1969 రీత్యా ఆమె పేరున రిజిష్టరు కాబడి ఈ దిగువ షెడ్యూలు గల ఆస్థి ఆమె ఆస్థియై వున్నది.

<u>షెడ్యూలు ఆస్థి</u>

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు డి, రాజమండ్రి మున్సిపాల్టీకి చెందిన అన్నపూర్ణమ్మపేట, డో.నెం: 44-10-28 రు టి.యస్ నెం: 1920 రు లో గల 68.1 చ॥గ॥ విస్తీర్ణంలో గల పెంకుటిల్లు హద్దులు: **తూర్పు:** మీరా సాహెబ్ - 9.30 మీ॥లు. **దక్షిణం:** ఎమ్. సత్యనారాయణ - 6.10 మీ॥లు. **పడమర:** ఎస్.కె. షాజహాన్ - 9.30 మీ॥లు. **ఉత్తరం:** రోడ్డు - 6.10 మీ॥లు.

సదరాస్థిని షేక్ బేగం బీబాసాహెబ్ గారు మా క్లయింట్స్ పేరున ది 11-12-2024వ తేదీన విల్లు వ్రాయించి రాజమండ్రి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంట్ నెం: 551 ఆఫ్ బుక్ 3 2024 రు గా రిజిష్టరు పర్చినారు. షేకీ బేగం బీబీ సాహెబ్ గారు ది 04-08-2025 న స్వర్గస్తులైనారు. విల్లు అమలులోనికి వచ్చి మా క్లయింట్స్ కు సదరాస్థి సంక్రమించి మా క్లయింట్ ఆస్థియై వున్నది. మా క్లయింట్స్ తప్ప ఇంకెవరికి సదరాస్థి పై ఏ విధమైన హక్కు లేదు. ఇతరులెవరైనా సదరాస్థిపై లావాదేవీలు జరిపినా అవి చెల్లుబాటు కావు. నష్టపోవుదరని ఇందు మూలంగా యావన్నందికి తెలియజేయడమైనది.

ఎ.వి.రవికుమార్, అడ్వకేట్, డో.నెం: 85-2-7/2, వి.ఎల్.పురం, రాజమండ్రి, సెల్: 9326299555

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి ప్రయత్నాలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రతి కూలి ఉద్యమించాలని లిబ్‌టెక్ సంస్థ ప్రతినిధి ఎంఎం.రాహుల్ అన్నారు. శుక్రవారం మలికిపురం పూలే అంబేద్కర్ భవన్లో ఉపాధి హామీ చట్టం అమలు తీరు తెన్నులపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా ఉపాధి కూలి సంఘం ముత్యాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. దేశ వ్యాప్తంగా 30 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని, ఆధార్ బేస్ పేమెంట్ సిస్టం తప్పనిసరి చేయడం వల్ల 10 కోట్ల మంది కూలీలు తొలగించబడ్డారని ఉపాధి హామీ చట్టం పరిశోధకులు బిడిఎస్.కిషోర్ అన్నారు. ఉపాధి బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కేటాయించడం దానికి తగ్గట్టుగా రూ.3 లక్షల కోట్ల కేటాయించాల్సిన అవసరం ఉందని ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పరంధామయ్య అన్నారు. ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని రైతుకూలీ సంఘం నాయకులు కొండా దుర్గారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సఖినేటిపల్లి మండల ఉపాధి కూలీ సంఘం అధ్యక్షులు దొండపాటి ప్రభాకర్ రావు, లంకె తాతరాజు, చొప్పల బ్లేస్సి రాజశేఖర్, గెడ్డం దేవి, వాతాడి సత్యనారాయణ, నల్లి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

తాటిపాకలో న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రాజోలు:

తాటిపాక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. రాజోలు జూనియర్ సివిల్ జడ్జి కె. హిమ బిందు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, ఎజిపి గుబ్బల రజిత, సీనియర్ న్యాయవాది మామిడిశెట్టి సాయిబాబా, గ్రామ కార్యదర్శి బొంతు శ్రీహరి, విఆర్ఒ కెవి.సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఎపిఒపై విచారణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ చట్టం ఎపిఒ జి. కవితపై వచ్చిన అభియోగంపై శుక్రవారం జిల్లా ఎన్ఆర్ఇజిఎస్ అంబుడ్స్‌మాన్ అధికారి ఎవి. శ్రీని వాసరావు విచారణ నిర్వహించారు. 2019 నుంచి 2022 వరకు గతంలో కపిలేశ్వరపురంలో ఎపిఒగా పని చేసినప్పుడు ఆమెపై 302 నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకుండానే ఏర్పాటు చేసినట్లు చూపి సొమ్ములు తీసుకున్నట్లు వచ్చిన అభియోగంపై విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేసినట్లు నివేదికను తాడేపల్లి పిఆర్అండ్ఆర్‌డికి నివేదించనున్నట్లు విచారణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. విచారణలో డిఆర్‌పిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం వన్ రిసోర్స్ రెవిన్యూపై మండలంలోని గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ హెచ్ భానోజీరావు అధ్యక్షతన జరిగిన శిక్షణలో గ్రామపంచాయతీ నిధులు సొంతంగా సమకూర్చేందుకు ట్రైనర్ కె.రామకృష్ణ అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికి పన్ను కలిగి ఉండాలని, షాపుల యజ మానులు నుంచి లైసెన్సు ఫీజులు వసూలు, గ్రామంలో ఇతర వనరులపై వచ్చే ఆదాయం పెంపొంది ంచుకోవడం, తదితర అంశాలపై ఆయన శిక్షణలో వివరించారు. రెండు రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. కార్యక్రమంలో ఎఒ జి.రాజేంద్రప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు గ్రామానికి చెందిన లక్కం నాగేశ్వరరావు పాస్‌పోర్ట్ నెం. **B6747828** తీసుకొని జిరాక్స్ నిమిత్తం సెంటర్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: లక్కం నాగేశ్వరరావు
S/o. లక్కం సత్యనారాయణ
డోర్ నెం: 5-7, మంచినీళ్ల చెరువు గట్టు, కానూరు గ్రామం, పెరవలి మండలం తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7680982246

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన పిల్లి వీరస్వామి, పాస్‌పోర్ట్ నెం. **P3736008** తీసుకొని జిరాక్స్ నిమిత్తం కానూరు సెంటర్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: పిల్లి వీరస్వామి
S/o. పిల్లి చిన సుబ్బారావు
డోర్ నెం: 3-109, దుర్గమ్మ గుడి వీధి, కానూరు అగ్రహారం గ్రామం, పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7093309728

ఒరిజినల్ దస్తావేజు పోయినది

గోనుగుంట్ల దిలీప్‌కుమార్, S/o. వెంకటరావు, 104, గ్రీన్ ఎలిగెన్స్ అపార్ట్‌మెంట్స్, కదు బీసనహల్లి రోడ్, బెంగళూరులో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ **దస్తావేజులు 5245/2017, ది. 23-09-2017** పిడింగొయ్య సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు **ది. 22-09-2025వ తేదీన** నేను ప్రకాశ్‌నగర్ నందు బ్యాగ్‌లో పెట్టుకొని బైక్‌పై వెళ్తుండగా బ్యాగ్‌తో సహ పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల క్రింది ఫోన్ నెంబర్స్ నందు తెలియపర్చ వలసినదిగా కోరుచున్నాము. తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

జి.దిలీప్‌కుమార్
సెల్: 9176099143, 9705180224

ఒరిజినల్ టి సి పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలో వసంత కాలనీకి చెందిన **అనిశెట్టి భవాని కృష్ణ,** జూలై 10-2017వ తేదీ నుండి అక్టోబర్ 5 - 2020 వరకు ఏలూరు జిల్లాలో సిహెచ్.ఎస్.డి.ఎస్‌టి. తెరిసాస్ కాలేజ్ ఫర్ అటానమస్ ఏలూరు నందు బిఎస్సి చదివిన **టిసి నెంబర్: 4340,** స్టడీ, కాండాక్ట్, కలిగి వున్న ఒరిజినల్ సర్టిఫికెట్, 10-9-2025వ తేదీన వసంత కాలనీ నుండి నల్లజర్ల సెంటర్లో ఫోటో స్టాట్ నిమిత్తం కవర్లో పెట్టుకుని మోటార్ సైకిల్ పై వెళుతూ ఉండగా మార్గమధ్యంలో పడిపోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

అడ్రస్: అనిశెట్టి భవాని కృష్ణ
S/o. సుబ్రహ్మణ్యం
డోర్ నెంబర్/10-187. వసంత కాలనీ దూబచర్ల -నల్లజర్ల మండలం తూర్పుగోదావరి జిల్లా. పిన్-534112
ఫోన్ నెంబర్. 9502074385

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
I.A.No. 1029/2025 in O.S.No. 16/2025

Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...పిటీషనరు/వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To:(టు)
రెస్పాండెంటు: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.2 కు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి రెస్పాండెంటు నెం.2 **ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై గౌరవనీయులైన పై కోర్టులో మీ సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
O.S.No. 16/2025

Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...ప్రతివాదులు

To:(టు)
ప్రతివాది: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం ప్రతివాది నెం.2 కు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి ప్రతివాది నెం.2 **ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** గౌరవనీయులైన కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టువారి ఎదుట సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, రాజమండ్రి మఠం వీధి కాపురస్తులు **ప్రగడ సురేఖ,** D/o. సూర్యనారాయణమూర్తి అను వారు **రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 11240/2023,** ది. 04-10-2023 శీలా వీరభద్రరావు వారి భార్య అయిన శీలా సత్యవతి దేవి గారి నుండి షెడ్యూలు దాఖల స్థిరాస్తిని క్రియం చెందియున్నామని మరియు షెడ్యూలు దాఖల స్థిరాస్తి శీలా వీరభద్రరావు గారి తల్లి గారైన శీలా అప్పలకొండమ్మ అలియాస్ అప్పలకొండ గారి స్వార్జితం బాపతు ఆస్తి అనిని సదరాస్తని వారు **రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 2184/1964,** ది. 06-07-1964 బట్లంకి తలుపులమ్మ వగైరాల నుండి క్రియం చెందియున్నారని తెలిపియున్నారు. మరియు లేటు శీలా అప్పలకొండ, W/o. లేటు వీరభద్రస్వామి గార్లకు శీలా వీరభద్రరావు ఒక్కడే సంతానం అనిని, ఆస్తికి ఒక్కరే వారసులని తెలిపియున్నారు.

కావున సదరాస్తిపై ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, మెయిన్ బ్రాంచి, రాజమండ్రి వారు కాపురస్తులు ప్రగడ సురేఖ, సూర్యనారాయణమూర్తి గారు తెలిపిన క్రియ దస్తావేజు హామీపై అప్పు దరఖాస్తు చేసియున్నారు. ఎవరికైనా రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 11240/2023 పై అభ్యంతరములు ఉన్న యెడల వారం రోజులలో బ్యాంకు వారికి వ్రాత పూర్వకముగా తెలియపర్చవలెను. 7 రోజుల తరువాత ఎవరికి ఎట్టి అభ్యంతరములు రిజిస్టరు క్రియ దస్తావేజుపై లేవని బ్యాంకు వారు తీర్మానించి దస్తావేజుల తనఖా హామీపై అప్పు యివ్వబడును.

<u>షెడ్యూలు దస్తావేజు నెం. 2184/1964</u>

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్టరీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ 11వ వార్డు, జాంపేట, మఠం వీధిలో పాత డోర్ నెం. 11/327 కు సరి అయిన ప్రస్తుత డోర్ నెం. 27-6-9 రెండు గదులు, రెండు వసారాలతో యిందుకు మాకు క్రియపర్చిన పశ్చిమ దిశ 'ఎ' షెడ్యూలు ఆస్తికి హద్దులు.

తూర్పు: పై ఆస్తిలో మేము మినహాయించుకుని మాకు హామీగా ఇచ్చిన 'బి' షెడ్యూలు దాఖల ఆస్తికి, ఈ క్రియాస్తికి మధ్య జాయింటు ఉమ్మడి గోడ కొంత, నివేశన స్థలం కొంత - 56-0. **దక్షిణం:** బత్తుల గౌరీశ్వరమ్మ, కాలెపు వెంకట రత్నమ్మ గార్ల పెరటు గోడ - 13-8. **పడమర:** అరవ గంగరత్నం గారి ఇంటి స్థలం - 56-0. **ఉత్తరం:** రాజ వీధి - 13-8. మొత్తం: 85 చ॥గ॥

డి.వి.కె.ఎస్.ఎమ్.ప్రసాద్
లీగల్ అడ్వైజర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాజమండ్రి

బాలకృష్ణ వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి - చాగల్లు

బాలకృష్ణ వ్యాఖ్యలపై చాగల్లు అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు నిరసన తెలిపారు. అసెంబ్లీలో హిందూపురం ఎంఎల్ఎ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తలారి ఖండించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ సిఎం జగన్‌పై బాలకృష్ణ చేసిన అసభ్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మట్టా వెంకటరావు, పట్టణ అధ్యక్షుడు బొర్రా రజిని, జిల్లా కార్యదర్శి జుట్ట కొండలరావు, నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు..

ఎపిఐఐసి డైరెక్టర్ 'మార్గాని'కి సత్కారం

ప్రజాశక్తి-కడియం

ఎపిఐఐసి డైరెక్టర్‌గా నియమితులైన కడియపులంక గ్రామానికి చెందిన టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ నర్సరీ అధినేత మార్గాని సత్యనారాయణను శుక్రవారం స్థానిక నాయకులుఘనంగా సత్కరించారు. మార్గాని చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మార్గానిని అభినందించిన వారిలో గట్టి వెంకన్నబాబు, అయితిరెడ్డి అచ్చిరాజు, ఉప్పులూరి శ్రీనివాస్, దాసరి శ్రీను, పులిదిండి రాజు తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ అమలాపురం ప్రిన్సిపల్ జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 327/2023

Between:
Sri Pallapothu Nageswara Rao, S/o. Suryanarayana Murthy, Hindu, age 69 yrs, Business, D.No. 6-78, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dt., Amalapuram DMC. ***...Plaintiff***
AND
1. Sri Sanaboyina Uma Mahesh, S/o. Somanna, Hindu, age 37 yrs, Business, Gollagunta, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dist., Amalapuram DMC.
2. Sri Koppisetti Venkateswara Rao, S/o. Subba Rao, Hindu, age 42 yrs, Business, Gollagunta, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dist., Amalapuram DMC. ***...Defendants***

పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు గాను **ది. 07-10-2025వ సం॥న** వాయిదా అయివున్నది. కనుక పై నెంబరు దావాలో 1వ ప్రతివాది వాయిదాకు **ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేని యెడల 1వ ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.

V.R.VIDYA SANKARAM
అమలాపురం Advocate for Plaintiff
26-09-2025 Amalapuram